## తిరుపతిలో చతుర్వేద హవనం

### -ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్న జెఇఒ



తిరుమల, జూన్ 20(ప్రభాతవార్తప్రతినిధి:

తిరుపతిలో వారంరోజులపాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీనివాస చతుర్వేద హవనం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. తొలిసారిగా వారంరోజులు ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలం గాణా రాష్ట్రాల నుండి 32మంది రుత్వి కులు కార్యక్రమాని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



## సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లు పరిశీలన

చిత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త:



గుడిపాల మండలం చీలాపల్లి వేలూరు సిఎంసి ఆసుపత్రిలో మెడికల్ కళాశాల భూమి పూజకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరు కానున్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ సగలి షన్మోహన్ డిఆర్‌ఓ రాజశేఖర్‌తో కలిసి సిఎం ల్యాండింగ్ కోసం హెలిపాడ్ ఏర్పాటు చేయడానికి స్థలం, మెడికల్ కళాశాల భూమి పూజ నిర్వహించే స్థలంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ ఉమా మహేశ్వర్‌రెడ్డి, గుడిపాల తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### పట్టబడ 3వాహనాలు 11 మంది కూలీలు

### 590000 రూపాయిలు విలువ గల రేషన్ బియ్యం పట్టివేత



దొరవారిసత్రం, జూన్ 20 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలోని కల్లగుంటనేలపట్టు గ్రామాల సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను మంగళవారం సివిల్ స్లప్లై అధికారులు, డీవిసత్రం పోలీసులు దాడులు చేసి రేషన్ బియ్యంను పట్టుకున్నారు. వివరాలు మెరకు డీవిసత్రం మండల సమీపంలో ఉన్న గ్రామాల్లో రేషన్ బియ్యని కోనుగోలు చేసి ఓ మారుమూల ప్రాంతంలో నిల్వ చేసి అక్కడ నుంచి నెల్లూరు, తమిళనాడు, తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్మగ్లర్‌ను మాటు వేసి పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న మూడు మిని వ్యాన్‌లు అందుల్లో ఉన్న 528 బస్తాల రేషన్ బియ్యంను, 11 మంది కూలీలను డీవిసత్రం ఎస్‌ఐ జే తిరుమల రావు అతని సిబ్బంది పట్టుకున్నారు. పట్టబడ రేషన్ బియ్యంను సీజ్ చేసి కూలీలపై కేసు నమోదు చేశారు. పట్టబడ రేషన్ బియ్యం ఐదు లక్షల తోంబై వేలు రూపాయిలు ఉంటుందని సివిల్ సప్లై డిటి ఓబయ్య తెలిపారు. నిత్యం గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ దండా జరుగుతునే ఉంది. ఇప్పటికే రెండు సార్లు కల్లగుంట సమీపంలోనే దాడులు చేసి పట్టుకున్న అక్రమ దారులు మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదని పలువురు వాపోతున్నారు. రేషన్ పరాషాన్ అర్హులైన పేద వారికి ఇవ్వలసిన రేషన్ బియ్యం పేదవాడికి ఇవ్వకుండా అక్రమ దారులు అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. వరుస దాడులతోనైనా డీవిసత్రం సమీపంలో జరుగుతున్న రేషన్ దండాకు బ్రేక్ పడుతుందో లేదో వేచి చూడాలి.

## ఆటలాటగా ఉందా!

- నాడు-నేడు పనుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం
- ఎస్‌ఎస్‌ఎ ఎఇ మునిరత్నంపై సస్పెన్షన్ వేటు
- పాలసముద్రం మండలంలో విస్తృత తనిఖీలు

పాలసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త:

పాఠశాలల పునఃప్రారంబం నాటికి నాడు-నేడు పనులు పూర్తి చేయాలని నెత్తినోరు కొట్టుకొన్నాం. పనులు చేపట్టడంలో ఇంత నిర్లక్ష్యం అయితే ఎలా! ఆటలాటగా వుండా! అని కలెక్టర్ సగిలి షన్మోహన్ విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనుల నిర్వహణలో ఆలసత్వం వహించిన సర్వశిక్షాభియాన్ ఎఇ మునిరత్నంపై కలెక్టర్ సగిలి షన్మోహన్ సస్పెన్షన్ వేటు వేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మార్చడానికి సిద్ధమైతే క్షేత్ర స్థాయిలో ఇంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తారా! అని కలెక్టర్ ఆగ్రహించారు. కలెక్టర్ సగిలి షన్మోహన్ మంగళవారం పాలసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించి అంగన్‌వాడీ కేంద్రం, పిహెచ్‌సి కేంద్రం, గ్రామ సచివాలయం తదితరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించడానికి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో మరింత సేవలు పెంచి ప్రజలకు అందించాలన్నారు. టిఎన్‌ఆర్‌పురం



పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సగిలి షన్మోహన్.

అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్ పిల్లల హాజరు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తను అడిగి తెలుసుకొన్నారు. ఈ కేంద్రంలో 25 పిల్లలు వున్నాయని ఈ రోజు 20 మంది హాజరు అయ్యారని కార్యకర్త కలెక్టర్‌కు సమాధానం చెప్పారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నరసింహాపురం గ్రామ సచివాలయంను తనిఖీ చేసి ప్రభుత్వ సేవలను మరింత పెంచి ప్రజలకు అందించాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. తిరుమలరాజుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమంలో 10వ కాంపొనెంట్ పనులు పూర్తి చేయకపోవడంపై విద్యాశాఖ అధికారులపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పాలసముద్రం పిహెసిని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యులు ప్రజలకు అందుబాటులో వుండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ సగిలి షన్మోహన్‌తో పాటు ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, తహసిల్దారు బాబు, హౌసింగ్ డిఇ వెంకటేశ్వర్లు, ఎంఇఓ రాజేంద్రప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిసరాల్లో

## ఐదుచోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లు

### ప్రారంభించిన ఎంఎల్‌ఏ: హాజరైన సినీనటుడు



శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులను ఆలయ పరిసరాల్లోని దుకాణం దారులు నీళ్ళ బాటిల్స్ తో నిలువు దోపిడి చేసే వారు. కొందరు యువకులు శ్రీకాళహస్తీశ్వరాలయం పేరుతో మంచినీటి బాటిల్స్ ను విక్రయించటం గమనించదగ్గ విషయం. ఈ నేపధ్యంలో రెండు నెలల క్రితం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చిన హైదరాబాదులోని దివీస్‌లేబోరేటరీస్ అధినేత మురళి కృష్ణను స్వామి అమ్మవార్ల సుదర్శనంతో సంతృప్తి పరచి ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు గురించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్థించారు. మురళీకృష్ణ వెంటనే రూ.6కోట్లతో ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. రెండు నెలల్లోనే మురళీకృష్ణ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

**ఐదుచోట్ల ప్లాంట్లు ఏర్పాటు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే శివభక్తుల దాహార్తిని తీర్చటానికి దివీస్ లేబోరేటరీస్ రూ.6కోట్లతో ఐదుచోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసారు. అవి 1,2,4వ గేటు వద్ద, అలాగే రూ.500 రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే రాయల వారి వేయి కాళ్ళ మండపం వద్ద ఏర్పాటు చేసారు. మంగళవారం వాటిని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సినీ నటులు జెడి చక్రవర్తి హాజరయ్యారు. ఏర్పాట్లును ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు సూచనలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, సినీ నటులు జెడి చక్రవర్తి, ఇఓ సాగర్‌బాబు ధర్మకర్తల మండలి సభ్యులు పసల సుమతి, కొండూరు సునీత, బుల్లెట్ శ్యాం, సాధనమునస్వామి పార్టీ ప్రముఖులు కొండూరు నంద, భాస్కర్‌ముదిరాజ్, పసల కుమారస్వామి, వేలూరు రమేష్, ధన, బబాలాగౌడ్, తేజు, ఇఇ నూకారత్నం, టెంపుల్‌ఇ న్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు పౌరోహితులు అర్ధగిరి, వేదపండితులు హేమంత్‌శర్మ హాజరయ్యారు.

### కాణిపాకం ఆలయానికి

## 18.60 ఎకరాల భూమి కేటాయింపు

### -భూముల్లో భక్తులకు వసతి సౌకర్యాలు

కాణిపాకం, జూన్ 20 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు 18.60 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పగించింది. దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం ఆలయ దర్శనార్థం ప్రతి రోజూ వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. చిత్తూరు జిల్లాలో అతి పెద్ద పుణ్యక్షేత్రంగా కాణిపాకం దేవస్థానం విరాజిల్లుతోంది. ఈనేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా భక్తులకు కావలసిన వసతి సౌకర్యాల కోసం కోట్లాది రూపాయల వ్యయ అంచనాలతో పలు అబివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతోంది. ఈనేపథ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కావలసిన భూమిని కేటాయించాలని దేవస్థానం అధికారులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపారు. ఈమేరకు కాణిపాకం ఆలయ పరిసరాల్లో భూములు లేకపోవడంతో ఐరాల మండలం బొమ్మసముద్రం, తవణంపల్లె మండలం కె.పట్నం గ్రామాల సమీపంలో వున్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పరిశీలించారు. ఈమేరకు బెంగుళూరు-తిరుపతి సిక్స్‌లేన్ పక్కనే కె.పట్నం గ్రామ లెక్కదాఖలాల్లో వున్న తవణంపల్లె మండలంలో 18.60 ఎకరాల ప్రభుత్వ భూమిని దేవస్థానంకు జిల్లా కలెక్టర్ కేటాయించారు. గ్రామ లెక్కదాఖలాలోని సర్వే నెంబర్ 772/19లో 8.16 ఎకరాలు, 772/1 లో 10.44 ఎకరాల భూమిని దేవస్థానంకు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు తవణంపల్లె తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి కాణిపాకం దేవస్థానం ఈఓ వెంకటేశుకు స్వాధీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈభూముల్లో దేవస్థానంకు సంభందించి సుందరీకరణ పనులతో పాటు భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అంచనాలు తయారు చేయించి త్వరితగతిన పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. ఈభూముల కేటాయింపులో సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బంగారు తిరుచ్చిపై

## 'శ్రీసీతారామలక్ష్మణులు'

చంద్రగిరి, జూన్ 20 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని శ్రీసీతారామలక్ష్మణ హనుమంత సమేతులై బంగారు తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారిని వేకువ జామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీసీతారామలక్ష్మణ హనుమంతుల వారి ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి బంగారు తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్చకులు కళ్యాణ్ సుందర్, అధ్యాపక రవిచంద్రన్, విష్ణు, పరిచారిక, జమేదర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సచివాలయాల్లో

## పకడ్బందీగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

### జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

### లబ్దిదారుడికి డాక్యుమెంట్ల అందజేత



గుడుపల్లె, జూన్ 20 ప్రభాతవార్త

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా చేయాలని జాయి ంట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం మండలంలోని బెగ్గిలపల్లి సచివాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను జెసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో అందిస్తున్న సేవలను పెంచడంలో భాగంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రభుత్వం అందుబాటులో తెచ్చిందన్నారు. ఇప్పటికే 33 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సచివాలయ కార్యదర్శులు అవసరమైన అవగాహన పెంచుకుని రిజిస్ట్రేషన్ సేవలు అందించాలని ఆదేశించారు. బెగ్గిలపల్లికి చెందిన లబ్దిదారులు ఓబులేష్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి డాక్యుమెంట్లను జెసి స్వయంగా అందించారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ కె. శ్రీనివాసరావు, కుప్పం సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ఆర్డీఓ శివయ్య, తహశీల్దార్ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు శ్రీనివాస సేతు నిర్మాణం పనులు

### తిరుపతి నగర మేయర్ డా. శిరీష

తిరుపతి కార్పొరేషన్, జూన్ 20, ప్రభాతవార్త



శ్రీనివాస సేతు నిర్మాణం పనులను మంగళవారం ఉదయం అధికారులతో కలిసి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష పరిశీలించారు. తిరుమలకు వచ్చే భక్తుల, తిరుపతి నగర వాసుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం శ్రీనివాస సేతు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను, ఆఫ్కాన్స్ ప్రతినిధులను మేయర్ శిరీష ఆదేశించారు. మేయర్ డా. శిరీష మీడియాతో మాట్లాడుతూ శ్రీనివాస సేతు నిర్మాణం పనులు తుది దశకు చేరుకుందని తెలియజేసారు. తిరుమల, తిరుపతి దేవస్థానం, తిరుపతి స్మార్ట్ సిటీ సంయుక్తంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు నిర్మాణం పనులు మూడు, నాలుగు వారాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు. శ్రీనివాస సేతు మొదటి, రెండు, మూడు దశ పనులు పూర్తి చేయడం జరిగిందని, నాలుగో దశ పనులు కొంచెం ఆలస్యమైనదని తెలిపారు. నిర్మాణ పనులు ఆలస్యం పై కారణాలు తెలియజేసారు. రామానుజా సర్కిల్ నుండి రిలయన్స్ మార్ట్ వద్ద, రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనులు కొరకు రైల్వే చీఫ్ ఇంజనీరింగ్ అధికారులు అనుమతి కొరకు శ్రీనివాస సేతు ప్లాన్ సమర్పించడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో అనుమతి వస్తుందని, వచ్చిన వెంటనే పనులు పూర్తి చేసి జూలై నెలలో ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్స్ ప్రతినిధి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారిపై ఉక్కు పాదం



### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో

### జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం, జూన్ 20, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి పవిత్రతకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారి పై ఉక్కు పాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి పోలీస్ అతిథి గృహం సమావేశ మందిరం నందు నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిక్ పాకెట్, మొబైల్ దొంగతనాలకు పాల్పడే నేరస్తులపై చిన్న, పెద్ద, ఆడ, మగ అనే భేదం లేకుండా అందరిపై కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలను తీసుకున్నప్పుడే, తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో భక్తుల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగించిన వాళ్లమవుతామన్నారు. తిరుమల పుణ్యక్షేత్రం నందు భక్తుల ముసుగులో కొంద మంది నేరస్తులు తలదాచుకుంటున్నారనే సమాచారం మేరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి భక్తుల ముసుగులో తలదాచుకుంటున్న నేరస్తులను అదుపులోకి తీసుకుని విచారించడం వలన నేర నివారణ చేయడంతో పాటు, శ్రీ వారి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుపతి పోలీసుల పై అపారమైన నమ్మకం, మర్యాద పెరిగి, తిరుపతి జిల్లా పోలీసుల ఖ్యాతి దశదిశలా వ్యాపిస్తుందన్నారు. తిరుపతిలోని బాలాజీ లింక్ బస్టాండ్, రుయా ఆసుపత్రి, గోవిందరాజు స్వామి సత్రాలు, సెంట్రల్ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ వంటి భక్తుల రద్దీ ప్రదేశాలలో నేరస్తులు, బిచ్చగాళ్ళ వేషంలో ఉంటూ నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రాథమిక సమాచారం.. ఈ ప్రాంతాల్లో అక్రమంగా నివాసముంటున్న వారు తక్షణం తిరుపతి నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని హెచ్చరించారు. తిరుమలలో వృద్ధులను, మహిళలను కొంత మంది కావాలనే వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఈసంఘటనలు చాలా భాధాకరం. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారి పై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ వాహనాలు దొంగతనం, మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు, ఇతర కేసులను సమీక్షించారు. తిరుపతి నగరంలో శాంతి భద్రతలను కాపాడుతూ నేర నియంత్రణ, నివారణ చేస్తూ ప్రజలు జీవించడానికి ప్రశాంతమైన వాతావరణాన్ని ఇవ్వడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి అందించి, అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పిలు పరిపాలన వెంకటరావు, శాంతిభద్రత కులశేఖర్, నేర విభాగం విమల కుమారి, తిరుమల మునిరామయ్య, తిరుపతి తిరుమల సబ్ డివిజన్ల డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అందరినీ చల్లగా చూడాలని ప్రార్ధనలు

### వేషాలతో గంగమ్మకు కళాకారుల మొక్కులు

తిరుపతి, జూన్ 20ప్రభాతవార్త:



తిరుపతినగర గ్రామదేవతగా విరాజిల్లుతున్న తాతయ్యగుంటగంగమ్మ మారుజాతర చివరి మంగళవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు వివిధ వేషధారణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన జాతర అంగరంగవైభవంగా గతనెలలో ముగిసింది. ఆ తరువాత ఐదువారాలు భక్తులు భక్తితో తమతమ ఇళ్ళవద్దనుంచి పొంగళ్ళు తీసుకుని ఆలయానికి చేరుకుంటారు. చివరిమంగళవారం కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చారు. రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు 20మంది పలురకాల వేషాలతో ఆలయానికి చేరుకుని తమ మొక్కులు చెల్లించి గంగమ్మతల్లీ అందరినీ చల్లగా చూడవమ్మా అంటూ మొక్కారు. ఐదుమంగళవారాలు గంగమ్మ ఆలయంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## ప్రజా సంక్షేమం సిఎం జగనన్నతోనే సాధ్యం

**- ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్**

రామకుప్పం, జూన్ 20 ప్రభాతవార్త



ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సిఎం జగనన్నతోనే సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. మంగళవారం జీడిమాకులపల్లిలో ఆయన గడపగడపకు కార్యక్రమం చేపట్టారు. పేదలకు వైకాపా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కలిగిన లబ్దిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కుప్పాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కుప్పం 2వ ఎంఇఓగా రాజారాం



కుప్పంరూరల్, జూన్ 20 ప్రభాతవార్త

కుప్పం మండల రెండవ ఎంఇఓగా రాజారాం నియమితులయ్యారు. ఈయన ఇదివరకు మల్లానూరు హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసేవారు. పదోన్నతులలో భాగంగా రాజారాంకు కుప్పం మండల రెండో ఎంఇఓ బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు.

## ఘనంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు



కుప్పంరూరల్, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి, తెదేపా బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను కుప్పం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. బిసిలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని ముమ్మందు కొల్లు రవీంద్ర ఉన్నత స్థాయికి ఎదగాలని శాంతారాం ఆకా ంక్షించారు. కార్యక్రమంలో బిసి సెల్ నేతలు మురళి, ఈశ్వర్, ఉదయ్, జెకె సంతోష్, ప్రకాష్, అశోక్, దివాకర్, గణేష్, సుబ్బు, సతీష్, కౌన్సిలర్ సోమశేఖర్, బాలాజీ, హిదయతుల్లా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షమ పథకాల లబ్దికి ఆధార్ తప్పనిసరి

**-ఎంపీపీ రెడ్డెప్ప.**

పెద్దపంజాణి జూన్20 ప్రభాతవార్త :



ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆధార్‌తో అనుసందానం చేసినందున ప్రతిఒక్కరూ తప్పనిసరి ఆధార్‌నమోదు చేయించుకోవాలని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని చలమంగళం పంచాయతీ పరిధిలోని చిన్నేపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంవద్ద అంగన్వాడీ సిబ్బంది,బాలింతలకు ఆధార్ నమోదుపై ప్రత్యేక అవగాహనసదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ నమోదు చేయించడంలో అంగన్వాడీ సిబ్బంది చొరవతీసుకోవాలని సూచించారు.సుస్థిరఅభివృద్ది ప్రక్రియలో ఆధార్‌నమోదు ఎంతో ముఖ్యమైన అంశం అయినందున మహిళా శిశు సంక్షేమశాఖ ప్రత్యేకదృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ విశ్వనాథ్,వైకాపా జిల్లాకార్యదర్శి ఎ.తమ్మిరెడ్డి,అంగన్వాడీ సూపర్‌వైజర్లు రాధ,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో ప్రతి ఇంటికి లబ్ది

**-పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు**



తవణంపల్లె, జూన్ 20 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం తవణంపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని ఉత్తర బ్రాహ్మణపల్లె, కక్కలమిట్ట, దిగువ అరుందతి వాడ తదితర గ్రామాలలో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, ఎంఈఓ శంకరయ్య, ఉపాధి ఏపీఓ లలిత, వెలుగు ఏపీఎం రవి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ సిద్దపంల్లె హరిరెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, పరమేశ్వరరెడ్డి, పట్నం బాబురెడ్డి, ఎస్.మురుగేష్, విజయ్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ కరువు

పాలసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు రక్షణ కరువైందని ఆరోపిస్తూ మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం బలిజకండ్రిగ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతులు క్షీణించాయని, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. గంజాయి అక్రమ రవాణాతో యువతను మత్తులో ముంచి నేరాలకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. గుంటూరు జిల్లా రేపల్లెలో తమ అక్కను వేధింపులకు గురి చేస్తున్నారని ప్రశ్నిస్తే వైకాపా కార్యకర్త అమరనాథ్‌గౌడ్ అనే విద్యార్థిని హత్య చేశాడని ఆరోపించారు. హత్యలు, దౌర్జన్యాలు పెరిగిపోతుంటే పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తూ రాష్ట్రం ప్రశాంతంగా వుందని చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుళ్‌నాధన్, మండల పార్టీ కోశాధికారి విజయ్‌కుమార్, నాయకులు తంగరాజు, ఆరుముగం, రవినాయుడు, ఉమాపతి, ఏలుమలై, నాగరాజు, రంజిత్‌కుమార్, రాఘవన్, లక్ష్మీ, పయణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఆరోగ్య కేంద్రంలో పిచ్చి మొక్కలు శుభ్రం చేసుకోలేరా

**కలెక్టర్ సగిలి షన్మోహన్**

గంగాధర నెల్లూరు 20 జూన్ ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మంగళవారం మండలంలోని పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూగుండ్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు ఎదిగి పొదలుగా కనిపించడంతో దీన్ని కూడా శుభ్రం చేసుకోలేరా ఆరోగ్య కేంద్రాన్ని ఎంత పరిశుభ్రంగా ఉంచుకోవాలో మీకు తెలియదాఅని ఆరోగ్య సిబ్బందిపై చివాట్లు పెట్టారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించి వచ్చే పేషెంట్లను బంధువులుగా భావించి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు అలాగే కాన్పులకు వచ్చే గర్భిణీలకు అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. అనంతరం గంగాధర నెల్లూరు పంచాయతీ రామానాయుడు పల్లె వైఎస్ ఆర్ లే అవుట్టను పరిశీలించారు ఇంటి నిర్మాణాలు వేగవంతంగా చేయాలని దీనికి కావాల్సిన మౌలిక వసతులను అదికారులు లబ్దిదారులకు అందించాలన్నారు. అనంతరం అగర మంగలం సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను తనికీ చేసి రిజిస్ట్రేషన్ చేయడంలో తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీదేవి,ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దివ్య,ఇఒ ఆడి శివయ్య,పంచాయతీ కార్యదర్శి అంజాద్ భాష,గృహ నిర్మాణ సబ్బంది గీత,లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూతలపట్టులో రెవెన్యూ సదస్సు

**- జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు**

చిత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త:

పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి బుధవారం పూతలపట్టు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ సగిలి షన్మోహన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అత్యధిక దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం చిత్తూరుకు వస్తుండటంతో వారి ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని స్థానికంగానే రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ నిర్ణయించారన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ సమస్యలపై మాత్రమే ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ రెవెన్యూ సదస్సుకు నియోజకవర్గ పరిధిలోని యాదమరి, పూతలపట్టు, బంగారుపాళ్యం, తవణంపల్లి, ఐరాల మండలాల తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, సంబంధిత అధికారులు హాజరు అవుతాయని జెసి తెలిపారు.

## తవణంపల్లెలో యోగా అవగాహన ర్యాలీ

తవణంపల్లె, జూన్ 20 ప్రభాతవార్త:



మండల కేంద్రం తవణంపల్లెలో మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన్‌వేలు ఆధ్వర్యంలో ఈర్యాలీ నిర్వహిం చారు. ఈసందర్భంగా యోగా వల్ల కలిగే లాభాల గురించి వివరిస్తూ స్థానిక పీహెచ్‌సీ నుండి తవణంపల్లె గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ రమణ, పీహెచ్ఎన్ భారతి, సూపర్‌వైజర్‌లు జయమ్మ, అమరావతి, సుబ్రమణ్యంరెడ్డి, ఎంఎల్‌హెచ్‌సీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే పౌరసేవలు - కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రజల ముంగిటకే పౌరసేవలు, సంక్షేమ పథకాలు తీసుకెళ్ళడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై మంగళవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ నగర పరిధిలోని 50 డివిజన్ల వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జులై 1 నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం కోసం నగర పరిధిలో నాలుగు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి వార్డు సచివాలయం పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించి అవసరమైన మేర సమాచారం, రికార్డులు సేకరించాలన్నారు. అలాగే గృహాల్లో ఎదైనా సమస్యలు వున్నాయా! విద్యార్థులకు ఎదైనా సర్టిఫికేట్ల అవసరం వుందా! సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా! అర్హులుగా వుండి సంక్షేమ పథకం అందాల్సి వుందా! అనే సమాచారంను పూర్తి స్థాయిలో సేకరించాలన్నారు. ఈ సమాచారం ఆధారంగా వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించే ప్రత్యేక క్యాంపు కార్యక్రమంలో వారికి అవసరమైన సర్టిఫికేట్లను ఉచితంగా అందచేస్తామన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## విద్య వైద్యానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యత

**ఆసుపత్రి భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెలగపల్లి**



గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాలను మంగళవారం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పరిశీలించారు. అక్కడి వైద్యులు, నాయకులతో ఆయన పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణాలకు సిఎం జగన్‌మోహన్ రెడ్డి 21 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని, ఆ నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైకాపా సిఈసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాయకులు కోడూరు మీరా రెడ్డి, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7.50 కోట్లతో దుగరాజపట్నం సప్లై కాలువ నిర్మాణం

వాకాడు, జూన్ 20, ప్రభాతవార్త



7.50 కోట్లతో దుగ్గరాజపట్నం సప్లై కాలువ నిర్మాణం త్వరలో చేపడుతున్నట్లు వాకాడు కొడవలూరు దామోదర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన వాకాడులోని ఏఎంసి కార్యాలయం ఆవరణంలో దామోదర్ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తూపిలి చెరువు, కోడివాక చెరువు, దుగరాజపట్నం చెరువులతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దుగరాజపట్నం సప్లై ఛానల్ కాలువ నిర్మాణం ఏడు కోట్ల 50 లక్షలు రూపాయిలతో త్వరలో నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బాలిరెడ్డి పాలెం, రావిగుంట పాలెం, కొండాపురం, కల్లూరు గ్రామాలలో ఒక్కొక్క గోడౌన్‌కు సుమారు 40 లక్షల రూపాయిలతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కాంట్రాక్టర్ దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మల్లాపు నాగరాజు, మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు యల్లంటి శివరామిరెడ్డి, వైకాపా నాయకులు ఏనుగు సుధాకర్‌నాయుడు, వాకాటికుమార్, ప్రదీప్‌రెడ్డి, రమేష్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అమలు

**- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



నాయుడుపేట, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం నాయుడుపేట పరిధిలోని కారుమంచి వారికండ్రిగ, మందబయలు, శ్రీనివాసపురం, బట్టి విడత కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎవరికైనా ప్రభుత్వ పథకాలు అందడంలో ఇబ్బందులు ఎదురైతే తెలియజేయాలని, పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల బుక్‌లెట్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే

**- వైసీపీ నాయకులు బత్తిన విజయ్‌కుమార్**

గూడూరు, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో మరో 30 ఏళ్లపాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయకుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాలు వెలుగులు నింపుతున్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీకి ఓట్లు వేసి విజయం చేకూరుస్తామని ప్రజలు స్వచ్ఛంధంగా చెప్తున్నారని బత్తిన విజయ్‌కుమార్ అన్నారు.

## పౌర హక్కుల దినోత్సవానికి అధికారులు హాజరు కావాలి

**డీవీఎంసి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి**

గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవానికి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కిరణ్ కుమార్ అధ్యక్షతన డివిజనల్ ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత నెలలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో డివిఎంసి సభ్యులు తెలిపిన వివిధ సమస్యలను 90 శాతం అధికారుల పరిష్కరించారని, మిగిలిన 10 శాతం కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికి అనుభవంలో ఉన్న సాగు భూమిని పంపిణీ చేసేందుకు అసైన్మెంట్ కమిటీ ద్వారా గుర్తించి పంచుతామన్నారు. అయితే కొంత మంది దళారులు అసైన్మెంట్ లబ్దిదారులను గుర్తించి నేరుగా వారికి ఫోన్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని అలాంటి వారి మాటలకు మోసపోవద్దని ఎమ్మెల్సీ తెలిపారు. ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. డివిజన్ సభ్యులు డివిజన్‌లోని వివిధ మండలాల పరిధిలోని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఎదుర్కొంటున్న సమస్యలను దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని డివిఎంసి సభ్యులతో పాటు, ఎమ్మెల్యే ప్రసాద్ రావు గత సమావేశంలో చర్చించారన్నారు. వాటిని ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆర్డిఓ హామీ ఇచ్చారు. అనంతరం మంగళవారం జరిగిన సమీక్ష సమావేశం కూడా డివిఎంసి సభ్యులు అనేక రకాల సమస్యలను లిఖితపూర్వకంగా అందించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్‌వి. రమణయ్య, డివిజనల్ కమిటీ సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, రవీంద్ర బాబు, అడివయ్య, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్జిన్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తాం

కోట, జూన్ 20 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటలో ఆర్‌ఆర్‌టి థియేటర్ సమీపంలోని ఆర్‌అండ్‌బి రోడ్డు మార్జిన్ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు చూపుతుందని తహశీల్దార్ పద్మావతి తెలిపారు. మంగళవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ 40 ఏళ్లుగా రోడ్డు పక్కన నివసిస్తున్నామని, ఇప్పటికిప్పుడు ఖాళీ చేయాలని చెప్తున్నారని వారు అనడం అర్థం లేదన్నారు. గత రెండు నెలలుగా రోడ్డు జరుగుతున్నాయి, ఆక్రమణలు తొలగిస్తున్నారు, అక్కడ స్థలాలు కాళీ చేయాలని చెప్తూనే ఉన్నట్లు గుర్తు చేశారు. గూడూరు-తూపిలిపాలెం రోడ్డు మంజూరైన నేపథ్యంలో రోడ్డు వెడల్పు చేయాల్సిన పరిస్థితుల్లో వారిని ఖాళీ చేయాలని చెప్తున్నామన్నారు. వారు ఖాళీ చేస్తే వారికి ప్రత్యేకంగా లేఅవుట్లు వేసి మరోచోట ఇంటి నివేశన స్థలాలు ఇస్తామని, అక్కడే పక్కాగృహాలు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావు, కార్యదర్శి శ్రీనివాసులు, సర్వేయర్ గోపి పాల్గొన్నారు.

## కోట ఎంఇఓ2గా దారా మస్తానయ్య బాధ్యతలు స్వీకరణ



కోట, జూన్ 20 ప్రభాతవార్త

కోట మండల విద్యాశాఖ అధికారి-2గా దారా మస్తానయ్యను ప్రభుత్వం నియమించింది. ఆ మేరకు మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేస్తామన్నారు.

## ఎంఇఓ-2గా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునరావు

తడ, జూన్ 20 ప్రభాతవార్త



తడ మండల విద్యాశాఖ అధికారి-2గా మల్లికార్జునరావు బాధనయతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఆపరేటర్ మెసెంజర్లు పూలమాలలతో సత్కనించి ఆయనను ఆహ్వానించారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

కోట, జూన్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని జిల్లా పార్టీ బీసీ సెల్ నాయకులు తీగల సురేష్‌బాబు, కిషోర్‌నాయుడు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం కోట క్రాస్‌రోడ్డులో వారు లోకేష్ పాదయాత్రపై రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజావ్యతిరేక పాలనను ఈ నాలుగేళ్లలో వైసీపీ సర్కార్ మూటకట్టుకుందని ఆరోపించారు. జనం లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

## మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్

గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త



తిరుపతి జిల్లా గూడూరు పట్టణం స్థానిక డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్ నందు రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ప్రెసిడెంట్ బండి ధనుంజయ రెడ్డి 55వ జన్మదిన సందర్భంగా నిరుపేద వితంతు మహిళ అయిన శ్యామలమ్మకు, బండి ధనంజయ రెడ్డి దాతృత్వంతో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌ను ఇవ్వడం జరిగింది. రోటరియన్స్ అందరి సమక్షంలో బండి ధనుంజయ రెడ్డి చేత కేక్ కట్ చేసి, ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు, వాసు గౌడ్, బొమ్మిడి శ్రీనివాసులు, రాఘవ రెడ్డి, సెక్రెటరీ విజయభాస్కర్ రెడ్డి, బలరామిరెడ్డి, సుబ్రమణ్యం, హరినాథ్ రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీయిజాన్ని ప్రోత్సహించే ప్రసక్తే లేదు

**- ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి**

సూళ్లూరుపేట, జూన్ 20 ప్రభాతవార్త

వైసీపీ నేతలు ఆని, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గాని నియోజకవర్గంలో రౌడీయిజాన్ని ప్రోత్సహించే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని ప్రశాంత వాతావరణంలో ఉంచాలన్నదే అందరి ధ్యేయమని సూళ్లూరుపేట మండల పరిషత్ అధ్యక్షులు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల సూళ్లూరుపేటలో జరిగిన గొడవలకు సంబంధించి తమ పార్టీ నేతలు, ఎమ్మెల్యేకు సంబంధం ఉందని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసనలు, వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఏదో గొడవ జరిగితే ఆ గొడవను తమ పార్టీపై రుద్ది ఎమ్మెల్యేను కించపరిచే విధంగా మాట్లాడటం తెలుగుదేశం పార్టీ నేతలకు తగదని అనిల్ చెప్పారు. ప్రస్తుతం తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌యాదవ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని చెప్తున్నారని, మరోవైపు అతను ప్రభుత్వ ఉద్యోగి అంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగి అయితే తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ఈ గొడవ జరిగేటప్పుడు కొంతమంది దీన్ని సర్దేందుకు ప్రయత్నించగా, వారిని కూడా అనవసరంగా కేసుల్లో ఇరికించాలని చూడటం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జెట్టి వేణుయాదవ్, చిన్ని సత్యనారాయణ, మీజూరు రామకృష్ణారెడ్డి, తుపాకుల ప్రసాద్, చిలకా యుగంధర్, ఆబాక రమేష్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, హుస్సేన్, బాబురెడ్డి, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో వర్షం ...

నాయుడుపేట రూరల్ జూన్ 20 ప్రభాతవార్త ;

నాయుడుపేట మండలంలోని పలుగ్రామాల్లో మంగళవారం ఉదయం ఓమోస్తారు వర్షం కురిసింది.గతమూడు రోజుల నుండి వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని తేలికపాటి వర్షాలు పడుతున్నాయి.ఈవర్షం కురవడంతో ప్రజలు ఎండతీవ్రత నుండి కొంత వరకు ఉపశమనం పొందారు.ఏప్రిల్,మే నెలల 46 డిగ్రీల వరకు ఎండలు మండటంతో ప్రజలు ఎండతీవ్రతకు తట్టుకోలేక అవస్థలు పడ్డారు.ఈసమయంలో ఒక్కసారిగా వర్షాలు పడటంతో వాతావరణం చల్లపడుతుందని గ్రామీణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## ఎస్వీయూలో అంతర్జాతీయ యోగా దినం నిర్వహణ



తిరుపతి (విద్య), జూన్ 20 ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జూన్ 21 తారీకున వచ్చే అంతర్జాతీయ యోగా దినం పురస్కరించుకుని ఒక రోజు ముందుగా యోగా దినం నిర్వహించారు. వివేకానంద కేంద్ర కన్యాకుమారి వారి తిరుపతి చాప్టర్ ప్రముఖ డా. హరికృష్ణ పాకనాటి, ఎస్ఎస్ఎస్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ యూనిట్ ఇంచార్జ్ డా. శ్రీనివాస రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నందు అంతర్జాతీయ యోగా దినం నిర్వహించడం జరిగింది. దీనిని పురస్కరించుకుని వచ్చిన విద్యార్థిని విద్యార్థులందరికీ సూర్య నమస్కారం నేర్పించబడిందన్నారు. భారతదేశంలో ఉద్భవించిన యోగ ప్రపంచానికే ఆధ్యాత్మిక, మానసిక, శారీరక సాంత్వన చేకూరుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ప్రముఖ మారుతి మోహన్, డా. నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర ప్రసాద్, ఒలింపిక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి సురేంద్ర, అబాకస్ రామకృష్ణారెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలో ఫీజుల దందాను అరికట్టండి



తిరుపతి (విద్య), జూన్ 20 ప్రభాతవార్త : తిరుపతి నగరంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దందాను అరికట్టాలని స్థానిక డిఈవో వి. శేఖర్‌కి ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిశేషు, జిల్లా నాయకులు మహేష్ కోరారు. మంగళవారం డిఈవోను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుపతిలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ఏకమై వేలకు, వేలు, లక్షలకు లక్షలు ఫీజులు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు. స్థానిక యశోద నగర్‌లోని లిటిల్ ఏంజిల్స్ స్కూలులో క్వాలిపై టీచర్లు లేకుండా అనర్హులైన వారితో విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ బోధిస్తున్నారని అన్నారు. ఇది ముమ్మాటికి విద్యార్థుల భవిష్యత్తులో చెలగాట మాత్రమేని వివరించారు. లిటిల్ ఏంజిల్స్ స్కూల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కనీసం వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి ఎటువంటి సౌకర్యం లేకుండా రోడ్డుకు ఇరువైపులా నిలపటంతో స్థానిక ప్రజలు సుందరయ్య నగర్, రైల్వే కాలనీ, సప్తగిరి నగర్‌లకు చెందిన ప్రజలు ఆ మార్గంలో వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కనీసం పార్కింగ్ స్థలం లేకుండా పాఠశాల నిర్వహించడం బాధాకరమన్నారు. అలాగే ఎంఆర్‌పల్లి సర్కిల్ వద్ద ఉన్న ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు లేవని, స్కూలు ప్రధాన రహదారికి పక్కనే ఉండటంతో విద్యార్థులు కనీసం బయట నిలబడడానికి కూడా పేస్ లేదని, విద్యార్థులు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ కూడా లేదన్నారు. అలాగే నగరంలోని చైతన్య, నారాయణ, భాష్యం, ఆక్స్ఫర్డ్, లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లలో పర్మిషన్ ఉండేది ఒక చోట స్కూల్‌లను నడిపేది మరొకచోటని డిఈవోకు చెప్పారు. యూనిఫామ్, పుస్తకాలు, టై, బెల్టు, షూస్‌ల పేరుతో విద్యార్థుల నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలియజేసారు. వీటన్నిటి పైన చర్యలు తీసుకోకపోతే డీఈవో ఆఫీస్ ముట్టడిస్తామని వారు తెలియజేసారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఈవో సంబంధిత పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు పంపుతామని, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని పిడిఎస్‌యూ నాయకులకు చెప్పారు.

## ఘనంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు



తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 20 ప్రభాత వార్త: మంగళవారం స్థానిక బెస్తవీధిలోని కావమ్మ ఆలయ సమీపం లోని సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా బెస్త మత్స్యకారుల సంఘం ఆధ్వర్య లో టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు. బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కార్యదర్శ సభ్యుడు పి. భక్తవత్సలం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెస్త మత్స్యకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేసే కొల్లు రవీంద్ర దేవుని ఆశీస్సులతో నిండు నూనేళ్ల వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం, కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎం.జయకుమార్, మహిళా ఇన్‌ఛార్జ్ శారదమ్మ, నాయకులు శ్రీనివాసులు, కె.మునస్వామి, వాసుదేవ, భాస్కర్, శివశంకర్, 28వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆర్ఎన్. బాషా పాల్గొన్నారు.

## నేడు స్విమ్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

తిరుపతి టౌన్, జూన్ 20 ప్రభాతవార్త : స్విమ్స్‌లో ఈ నెల 21వ తేది బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు స్విమ్స్ ఫిజియాలజి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మెడికల్ సూపరిం టెండెంట్ డా॥రామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. బి. వెంగమ్మ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ అన్ని విభాగాల విభాగాధి పతులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

## సామాజిక సేవలతో ఎన్టీఆర్ ట్రస్ట్ వెలుగులు

### టిడిపి నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి



రామచంద్రాపురం/చంద్రగిరి, జూన్ 20 ప్రభాత వార్త: సామాజిక సేవలతో ఎన్టీఆర్ ట్రస్ట్ వేలాది కుటుంబాలలో వెలుగులు నింపుతున్నట్లు టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అన్నారు. చంద్ర గిరి నియోజకవర్గం వ్యాప్తంగా మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామచంద్రా పురం మండలం, సికె పల్లిలో జరిగిన నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకలలో ఆమె మాట్లాడుతూ నందమూరి తారాక రామారావు కుమార్తెగా నారా చంద్రబాబు నాయుడు భార్యగా మహిళలకు ఆదర్శప్రాయంగా నిలిచిన నారా భువనేశ్వరీకి ఎళ్ళవేళలా భగవంతుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేశారు. అదేవిధంగా చంద్రగిరిలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, ఆరేపల్లి రంగంపేటలో టిడిపి నాయకులు దేవీలాల్, చంగల్రా యులు ఆచ్చారి, జ్ఞానశేఖర్, భూలక్ష్మి, గోపాల్‌రెడ్డి, ముని భీమారావు, ఆధ్వర్యం లో నారా భువనేశ్వరీ జజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్యాక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరిసాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ

రేణిగుంట, జూన్ 20 ప్రభాతవార్త: రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి భారతీయ వరి పరిశోధన స్థానం హైదరాబాద్ సహకారంతో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద చేపడుతున్న వరిలో సమగ్ర యాజమాన్యం పథకం ద్వారా సోమవారం కేవీబీపురం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన షెడ్యూల్ కులాల రైతులకు వరిసాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి ప్రదర్శన క్షేత్రాల నిమిత్తం వంద మంది రైతులకు ఆర్ఎన్ఆర్ 15048 వరి విత్తనాన్ని పంపిణీ చేశారు. కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ కేవీకే విధి, విధానాలు, రైతుల కోసం వారు చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, రైతులు లోతు దక్కులు, భూసార పరీక్ష ఆధార ఎరువుల వాడకం, విత్తన శుద్ధి, సమగ్ర పంట యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ వంటి పద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వరిలో నేరుగా విత్తనం విత్తే డ్రమ్ సీడర్ పద్ధతి గురించి వివరించారు. రసాయన మందులు వాడకం తగ్గించి సేంద్రీయ విధానం ఆరోగ్యకరమైన ఆహారం పండించడం ఉత్తమం అన్నారు. డా. వి.దివ్య సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ అధిక దిగుబడి సాధించడానికి వరిలో చేపట్టవలసిన ఉత్తమ పద్ధతులు గురించి వివరించి ప్రస్తుతంపంపిణీ చేస్తున్న ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం 120 రోజుల పంట కాలం కలిగి ఉండి అగ్గి తెగులను తట్టుకుని ఎకరాకు 5.5 నుంచి 6.0 టన్నుల దిగుబడి ఇస్తుందని తెలిపారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. నేల, నీటి సంరక్షణ చర్యలు వర్షపునీటిని సంరక్షించే విధానాల గురించి వివరించారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, పద్మజ, శ్రీలత, రాముకుమార్, అనుషలు ఉద్యాన పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, ఔషధ మొక్కల ఉత్పత్తి, ప్రాముఖ్యత, భూసార పరీక్ష ప్రాముఖ్యత, సేంద్రీయ వ్యవసాయం, పోషక తోటల పెంపకం, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, పశువుల యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమం తరువాత రైతులు కేవీకే క్షేత్రంలోని వివిధ ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించారు. సమావేశంలో అసోసియేట్ ప్రొఫెసర్ జియాలజీ డా.ఎస్.సిద్ధిరాజు, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు, కేవీకే శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్, పద్మజ, శ్రీలత, రాము కుమార్, అనుష, రైతులు పాల్గొన్నారు.

## నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయండి

### కలెక్టరేట్ వద్ద ఓ రైతు ఆవేదన



తిరుపతి కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఒక రైతు నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయండని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆ రైతు మాట్లాడుతూ తనకు న్యాయం జరగలేదని గత కొన్ని సంవత్సరాలుగా చిత్తూరు కలెక్టర్ ఆఫీస్‌కు తర్వాత తిరుపతి కలెక్టర్ ఆఫీస్ వచ్చినప్పుడు నుంచి తిరుగుతున్నాడని కానీ అతనికి న్యాయం జరగలేదని అన్నాడు. దీంతో పురుగుల మందు తెచ్చుకుని కలెక్టర్ ముందు తాగుతానని నాకు న్యాయం జరగట్లేదని నాకు న్యాయం చేస్తారా చేయరా అని నిలదీశాడు. అక్కడ ఉన్న వాళ్ళు కొంత మంది అతను అడ్డుకోవడంతో సద్దిమనిగాడు. అతను రేణిగుంట మండలం కరకంబాడివద్ద కాపురం ఉంటున్న గజ్జల గంగయ్య కుమారుడు గజ్జల వెంకటయ్య 1977లో ఇందిరమ్మ పథకం కింద సర్వే నెంబర్ 67/1లో నాలుగు ఎకరాల 85 సెంట్లు భూమిని ఆంజనేయ పురం దగ్గర ఎర్రగుంటలో పట్టా గవర్నమెంట్ వారు ఇచ్చారు. కానీ అక్కడ ఉంటున్న కనుమూరులో మునికృష్ణయ్య గత 20 సంవత్సరాలుగా కబ్జా చేశాడు. దాని కోసం మునికృష్ణయ్య అనే అతను గజ్జల వెంకటయ్యను బెదిరించి చంపుతానని చెప్పడంతో గత కొన్ని సంవత్సరాలు వెంకటయ్య అతను ఊరు వదిలి వెళ్ళి పోయాడు. మళ్ళీ తిరిగి వచ్చి ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాడు. కానీ అతనికి న్యాయం జరగలేదు అందుకని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అతను పురుగుల మందు తాగుతానని చెప్పాడు. కానీ ఎవ్వరూ పట్టించుకోవట్లేదని అతనికి న్యాయం చేయండని కోరాడు. కొన్ని సంవత్సరాలుగా జేసి డికె బాలాజీని న్యాయం జరగాలని కోరుతున్నా అతన్ని పట్టించుకోవట్లేదని వాపోతున్నాడు. తనకు న్యాయం చేయాలని విన్నవించాడు.

## కళ్ళిపూడి గ్రామంలో రూ.11లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### -సామాజిక సేవా కార్యక్రమాల్లో కజారియా



తొట్టంబేడు, జూన్ 20 ప్రభాతవార్త : సామాజిక సేవా కార్యక్రమాల్లో కజారియా పరిశ్రమ ముందంజలో ఉండడం అభినందనీయం అని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. మండలంలోని తాటిపర్తి పంచాయతీలోని కల్లిపూడి, తాటిపర్తి గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పవిత్రారెడ్డి ప్రారంభించారు. గ్రామస్తులు తమ పంచాయతీలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలని కోరగా దీనిపై మండల ఇన్‌ఛార్జి పవిత్రారెడ్డిని సమస్యను పరిష్కరించాలని కోరగా వెంటనే ఆమె కజారియా కంపెనీతో సంప్రదించి కల్లిపూడి, తాటిపర్తి గ్రామం నందు మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడంతో కజారియా పరిశ్రమ రూ.11లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి లాంఛనంగా ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామానికి విచ్చేసిన పవిత్రారెడ్డికి మండల సీనియర్ వైకాపా నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, నాయకులు బొల్లిపల్లి శోభన్‌బాబు, ఎంపిటిసి బొల్లిపల్లి చెంచులక్ష్మి, సర్పంచ్ కోగిల నాగేంద్రలు స్వాగతం పలికారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డికి ప్రజల అండదండలు ఉండాలని గ్రామస్తులను కోరారు. కజారియా ప్లాంట్ ఇన్‌ఛార్జి రాజేంద్ర, హెచ్ఆర్ సుధాకర్‌లు మాట్లాడుతూ తమ పరిశ్రమ ద్వారా గ్రామాల్లో మినరల్ వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య నాయుడు, పెరుమాల్, జగదీశ్వర్‌రెడ్డి, గంగాధరం, మునిరాజ, మురళీరెడ్డి, మురళీనాయుడు, రామానాయుడు, సోమశేఖర్, బాలప్రసాద్, ఓంకార్, చంద్రారెడ్డి, సుబ్రమణ్యంనాయుడు, శంకరయ్య, రాధయ్య, జనార్ధన్‌నాయుడు, సుందర నాయుడు, పెద్దఅబ్బయ్య పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలకు ప్రతిభా పురస్కారాలు



నింద్ర,జూన్ 20 ప్రభాతవార్త : జగనన్న ఆణి ముత్యాల ప్రతిభా పురస్కారాల అవార్డును మంగళ వారం యంపిపి దీపాజలంధర్‌రాజు చేతుల మీదగా విద్యార్థులకు అందజేసారు. 2023వ సంవత్సరంలో 10వతరగతిలో ప్రతిభా కనభరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి వినితకి రు.3000లు,రెండవ బహుమతి కీర్తి రు.2000లు,మూడవ బహుమతి నీరజాక్షి రు.1000లు నగదు అందజేసినారు. ఈసందర్భంగా యంపిపి దీపా జలంధర్‌రాజు మాటా ్లడుతూ గతంలో ఎన్నడులేని విధంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు,అనేక ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీధర్ రాజు, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,నాయకులు రమేష్, ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, ఉదయ్‌శంకర్, సిఆర్‌పిలు తులసి,మునియమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా గాలి భానుప్రకాశ్ జన్మదినం



విజయపురం, జూన్ 20 ప్రభాతవార్త : మండలం లోని పలు గ్రామాల్లో నగరి టిడిపి ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ జన్మదినాన్ని గురువారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పలు గ్రామాల్లో టిడిపి నాయకులు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే మండలం నుంచి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నగరికి తరలివెళ్లి భానుప్రకాశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బిసి అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్, నాయకులు బాలసుబ్రమణ్యంరాజు, రమేష్ రాజు, బాబు యాదవ్, గోకుల్‌రాజు, దశరధరాజు, పురుషోత్తం, కపిల్, అశోక్, మురళి, కొండూరు దాము, సుధాకర్‌రాజు, వేణుగోపాలనాయుడు, రవిచంద్రారెడ్డి, శివలింగం, గుణశేఖర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, వెంకటరాజు, చంద్ర, నాగేంద్ర, శ్రీనివాసులు, పరశురామ్, సి.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్ఎస్ పురం భూములకు ఈ పాస్ పుస్తకాలు ఇవ్వండి

పుత్తూరురూరల్, జూన్ 20 ప్రభాతవార్త: పుత్తూరు మండలం తడుకు పంచాయతీ పరిధిలోని వీఎస్ఎస్ పురం భూములకు సంబంధించి ఈ పాస్ పుస్తకాలు ఇవ్వాలని తహసీల్దార్ పరమేశ్వర స్వామికి మున్సిపల్ వైస్ చర్మన్ జయప్రకాష్, వీఎస్ఎస్ పురం పేదల సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006లో 319 మంది రైతులకు భూ పంపిణీ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారన్నారు. 2014 నుంచి ఈ పాస్ పుస్తకాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఇవ్వడం లేదన్నారు. దీంతో కోర్టుకు వెళ్లి 108 మంది రైతులకు ఈ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఆర్డర్ తెచ్చామన్నారు. ఆ ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఈ విషయాన్ని మంత్రి రోజా దృష్టికి తీసుకెళ్లామని, తహసీల్దార్‌ని సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. గంగాధరం, దుర్వాసులు, మస్తాన్, గురుమూర్తి, చెంగల్రాయులు, జయరామ మండడి, ధర్మయ్య, సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరేటమ్మకు ప్రత్యేక పూజలు

పుత్తూరురూరల్, జూన్ 20 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలో వెలసిన గ్రామదేవత ఆరేటమ్మకు బీడీ కాలనీ వాసులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు నడుమ మహిళలు ఆలయం వద్ద పొంగళ్లు పెట్టడానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో అంబలి కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా ఆషాడ మాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, కమిటీసభ్యులు, బీడీకాలనీ వాసులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం



పుత్తూరురూరల్, జూన్ 20 ప్రభాతవార్త: పుత్తూరు మండల తహసీల్దార్ పరమేశ్వరస్వామిని మంగళవారం పుత్తూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పుత్తూరు మండల కో-ఆప్షన్ మెంబరు రామ్ బత్తయ్య, వైసీపీ నాయకులు బుజ్జి, నరసింహులు, నేసనూరు సర్పంచ్ గోవిందస్వామిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ స్వరూప పాల్గొన్నారు.

## ఎస్‌బిఐచే అన్నదానం



శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త : స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులకు మార్గదర్శకులు కామ్రేడ్ వై.తారక నాథ్ సేవలందించినారని ఆయన సేవలో ఎన్నటికి మరువరానివని, ఉద్యోగుల భవిష్యత్తుకు ఆయన అందించిన సేవలతో ఎన్నో కుటుంబాలు నేడు ప్రశాంతంగా ఉన్నారని ఉద్యోగుల సంఘ కార్యదర్శి పిసి మునెయ్య అన్నారు. మంగళవారం జయరామారావు వీధిలోని స్టేట్‌బ్యాంక్‌ఆ ఫ్ ఇండియా మేయిన్ బ్రాంచి ఆవరణలో తారకనాథ్ 19వ వర్ధంతి సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మునెయ్య మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల కుటుంబాలు నేడు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే నాడు ఉద్యమాల్ని చేసి ఉద్యోగుల సంక్షేమాన్ని కాపాడటంతోనే అని వివరించారు. సుమారు 20 సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగులు మరువ లేదంటే ఆయనకు ఉద్యోగుల మనస్సుల్లో ఉన్న స్థానమేమిటో అర్థమౌతుందన్నారు. అలాంటి నాయకుడు హఠాన్మరణం చెందటం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా బ్యాంకు చీఫ్‌మేనేజర్ స్వప్న ప్రియ హాజరయ్యారు. బ్యాంకు ఉద్యోగులు ఎం.మునెయ్య, ఎన్ సురేష్, ఆర్. ప్రియా, కె. భార్గవి, సి.పూజ డిసి రామరాజు, శివకుమార్, బాలకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, లావణ్య, గోపినాధ్, సాయి, పద్మావతి, రఫీ, ఫిరోజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలకు ప్రశంసాపత్రాలు




శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త : జగనన్న ఆణిముత్యాలు క్యార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న సరస్వతీబాయి పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు వివిధ స్థాయిలో జగన్న ఆణిముత్యాలు పేరుతో గత ఏడాది జరిగిన పదోతరగతి విద్యార్థులు తొలి నాలుగుస్థానాల్లో నిలచిన విద్యార్థులకు పతకాలతో పాటు నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.బృందాదేవి అందించి అభినందించచారు. ఇందులో భాగంగా ప్రథమస్థానంలో నిలచిన ఎస్.దేవకి కి రూ.3000లు, రెండో స్థానంలో పి.సౌమ్యకి రూ.2000లు, మూడోస్థానంలో నిలచిన ఏ.నిఖిల్ మరియు డి.ప్రియకి రూ.వెయ్యిచొప్పున నగదు బహుమతి అందించి సత్కరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు బృందాదేవి మాట్లాడుతూ నేడు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు బాగున్నాయని తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ మంగమ్మ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కేసులు కూడా నమోదుచేయండి



తొట్టంబేడు, జూన్ 20 ప్రభాతవార్త అధికారపార్టీనే ఇచ్చిన పిర్యాదులపై కేసులు నమోదు చేయడమే కాదు..తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఇచ్చిన పిర్యాదులపై కూడా కేసులు నమోదుచేయాలని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్రను మండల తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు కోరారు. ఈసందర్భంగా మురళీనాయుడు మాట్లాడుతూ గుండేలిగుంట పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో జరిగిన తెలుగుదేశం నాయకులపై దాడి గురించి ఎస్ఐతో చర్చించారు. ఈఘర్షణలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలుఇచ్చిన పిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. మండల అధ్యక్షుడుతో పాటు గోపినాధ్, భాస్కర్, వెంకటసుబ్బయ్య, చుక్కలరమేష, సునీల్, సుబ్రమణ్యం, విజయనాయుడు, సన్నీ, రామకృష్ణ, లక్ష్మణ్, పండులు పాల్గొన్నారు.

## ఘనంగా కమిషనర్ జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా బాలాజి నాయక్ మున్సిపాలిటిని అభి వృద్ధి పథంలో నడుపుతున్నారని సిబ్బంది అభినందించారు. కమిషనర్‌గా రెండవ సారి జన్మదిన వేడుకలు జరుకు ంటున్నారని ఆర్ఓ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కార్యాలయంలో సిబ్బంది కమిషనర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనర్‌ను పూల మాలలతో ముంచెత్తారు. దుశ్శాలు వతో సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కమిషనర్ బాలాజి నాయక్ మాట్లాడుతూ తనకు సన్మానాలు కాదని ప్రతి ఒక్కరు జవాబుదారి తనంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమాలను ఆర్ఓ నారాయణ రెడ్డి, మేనేజర్ ఉమామహేశ్వరరావు, రెవెన్యూ ఇన్సెపెక్టర్లు రవికాంత్, బాలచంద్ర, ఎఇఇ లలిత అకౌంటెంట్ ప్రియాంక, సీనియర్ అసిస్టెంట్ సురేష్, హుసేన్, షెహన్‌షా తదితరులు కార్యక్రమాల్ని నిర్వహించారు.

## ఏరియా ఆస్పత్రి పనులు వేగవంతం చేయండి



శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త : నత్తనడకన సాగుతున్న ఏరియా ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులిశ్రీకాంత్ శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని పనుల్లోవేగం పెంచి సత్వరం పూర్తిచేయాలని ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్.విజయలక్ష్మిని కోరారు. పులి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆపరేషన్‌థియేటర్ లేనం దువలన రోగులు ఇబ్బందులును, కష్ట నష్టాలను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు సానుకూలంగా స్పందించిన డాక్టర్ విజయలక్ష్మి త్వరలోనే ఆపరేషన్ థియేటర్ రోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని మెరుగైన వైద్యం రోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏరియా ఆస్పత్రిలో ఉన్న సమస్యలు ఆర్వో వాటర్‌ప్లాంటు, డయలసిస్ సెంటర్ వద్ద నిల్వ అవుతున్న మురుగునీరు గురించి రోగుల అటెండర్‌ల కోసం ఆస్పత్రి వెలుపల నిర్మించిన మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో జైభీం ఆర్మీ పట్టణ అధ్యక్షులు కన్నలిరమేష్, కె.చలపతి, సాధుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభకు స్వమాక్స్ బహుమానం



చంద్రగిరి, జూన్ 20 ప్రభాతవార్త: ప్రతిభకు పేదరికం అడ్డుకానేరదని ఎంఈఓ శ్రీవరం లలిత కుమారి అన్నారు. స్థానిక స్వమాక్స్ సంఘంలోని సభ్యుల పిల్లలు పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మంగళవారం సంఘం తరపున ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభావంతులను ప్రోత్సహిం చడంలో ప్రభుత్వంతో పాటు సమాజంలోని స్వచ్ఛంధ సేవా సంస్థలు ముందుంటాయని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇంటర్మీ డియెట్‌లో సైతం ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం ఎంపిపి మావిళిరెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి, స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాద్, ఎంఈఓతో కలసి విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది సుబ్రమణ్యం, రామనాధ రెడ్డి, కిషోర్, విజయ్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నా తండ్రిలాగే నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: గాలి భానుప్రకాశ్



గాలి భానుప్రకాష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

నగరి, జూన్ 20 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాశ్ జన్మదిన వేడుకలు నగరిలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు నియోజకవర్గం పరిధిలోని అయిదు మండలాల నుంచి వేలాది మంది తరలివచ్చి పూలమాలలతో, శాలువలతో భానుప్రకాశ్‌ను ఘనంగా సన్మానించారు. జన్మదినం సందర్భంగా తొలుత పట్టణంలోని ఓం శక్తి గుడిలో ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మోటారు సైకిళ్లు, కార్లతో భారీ ర్యాలీగా నగరి బైపాస్ రోడ్డులోని వేడుకలు జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఒక్క అభివృద్ధి దివంగత నాయకుడు తన తండ్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు హయాంలో చేసిందేనని తెలిపారు. టీడీపీ ఎప్పుడు కూడా భవనాలకు రంగులేసి ప్రారంభించలేదని, శంకుస్థాపనలు చేసి మరచిపోలేదని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం, నగరిలో తాను ఎమ్మెల్యేగా గెలవడం తథ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే తన తండ్రి లాగే తాను నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిని ప్రతి నాయకుడు, కార్యకర్తను గుర్తు పెట్టుకుంటానని భరోసా ఇచ్చారు. నగరి నియోజకవర్గానికి మంచి రోజులు రానున్నాయన్నారు. టిడిపి గెలిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.1500 బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని, ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామన్నారు. ఏ పని చేసిన పరిపూర్ణంగా చేయడమే టీడీపీ లక్ష్యమని, ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని పేర్కొన్నారు. నగరిలో జరుగుతున్న మట్టి, ఇసుక దోపిడీ, భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలు అరికడతానన్నారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉదయం తిరుపతిలోని భానుప్రకాశ్ నివాసానికి కూడా పార్టీ నాయకులు తరలివెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పానగల్ గంగమ్మ జాతరకు దేవస్థానం నుంచి సారె

శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్భాగమైన పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి, ఆదివారం రాత్రి చాటింపుతో జాతర ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం నుంచి పానగల్ పట్టణ మంతా దీపాల కాంతితో తోరణాలతో ముస్తాబు చేశారు. పట్టణంలోని స్వర్ణముఖి వద్దు నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ వరకు విద్యుత్ తోరణాలతో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు తీర్చి దిద్దారు. సుమారు మూడు కిలో మీటర్లమేరకు విద్యుత్ తోరణాలతో అలంకరించారు. మధ్యమధ్యలో పెద్ద పెద్ద అమ్మవారి విద్యుత్ ఆర్చిలను ఏర్పాటు చేశారు.జాతరను బుజ్జి మేస్త్రీ పర్యవేక్షణలో జాతరను నిర్వహిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పానగల్ గంగమ్మకు మేస్త్రీ బుజ్జిరెడ్డి ఇంటి నుంచి సారే అందించే సంప్రదాయం ఉంది. ప్రస్తుతం ఆయనే అధ్యక్షుడుగా జాతరను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకత చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం పొన్నాలమ్మ ఆలయం వద్ద పొంగళ్ళు నిర్వహించుటకు ఏర్పాట్లను అధికారులు, జాతర కమిటి పర్యవేక్షించారు. అలాగే పానగల్ గంగమ్మకు నైవేద్యాలు సమర్పించనున్నారు.

**దేవస్థానం నుంచి సారె బహూకరణ:**

శ్రీకాళహస్తిలోని పానగల్‌లో జరిగే జాతరకు గత ఏడాది నుంచి దేవస్థానం నుంచి సారె అందించే కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకారం చుట్టారు. ఇదో సంబరంగా పండగలా నిర్వహిస్తున్నారు. మంగళవారం సారె కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యులు బియ్యపు మధుసూధనంరెడ్డి తనయుడు బియ్యపు అకర్షరెడ్డిచే అందించారు. చైర్మెన్‌తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్‌శ్యాం, సాధనమున స్వామి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,మాజీ కౌన్సిలర్ ఆర్కాటు ముత్తు, ఆలయ పొరోహితులు అర్ధగిరి



స్వామి,ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్‌ల సారథ్యంలో సారెను అందించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు, అవాంతరాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలుగా పోలీసుకు సమాచారం అందించారు. శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర వలె పానగల్ జాతర నిర్వహణ చేయటం ఇక్కడ ప్రత్యేకత.జాతర నిర్వహణను అధ్యక్షుడు బుజ్జిరెడ్డి, గౌరవాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఆర్కాట్ ముత్తు, కార్యదర్శిగా దామోదరరెడ్డి, సభ్యులు అత్తిరాల మోహన్, శ్రీరాములు, తలపా దాము, ఢిల్లి, పుణ్యం, మేకల సుధీర్, సుబ్రమణ్యంరెడ్డి, ఏ.కార్తీక్, ఏ.హేమంత్, సునీల్‌రెడ్డి,పోలి గణేష్,సాయిరెడ్డి, జయశంకర్, హేమాద్రి,అత్తిరాల హేమంత్, బుద్ద తదితరుల పర్యవేక్షణలో జరగనున్నాయి.

# వాడ వాడల్లో కోలా జన్మదిన వేడుకలు



శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వారం రోజులుగా యువ నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని వాడ వాడల్లోఅభిమానులు,బిజెపి కార్యకర్తలు వాడ వాడల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అన్నదానాలు, సామాజిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఉదయం నుంచి కోలా ఆనంద్‌కుమార్ కార్యక్రమాల్లో పాల్గొని యువతకు దిశ దెశ నిర్దేశం చేసారు. 1992నుంచి శ్రీకాళహస్తిలో ఉంటూ యువజన కాంగ్రెస్ నాయకుడుగా కౌన్సిలర్‌గా,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా, డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రధాన అనుచరుడుగా ప్రజలకు అందుబాటులో ఉ ంటూ తమ చేతనైన సహాయాన్ని అందిస్తున్నారు.

**వేల మందికి అన్నదానాలు:**

శ్రీకాళహస్తి యువనాయకుడు కోలా ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా వాడ వాడల్లో అన్నదానాలు నిర్వహించారు. సుమారు పదివేల మందికి అన్న ప్రసాదాలు, పండ్లు,స్వీట్లు పంపిణి కి ప్రణాళిక ఏర్పాటు చేసి ఆచరించారు. పట్టణంలోని నాలుగు మాడావీధుల్లోని పెండ్డిమండపం,బేరివారి మండపం,బిక్షాల గాలిగోపురం వద్దయువకులు భారీ ఎత్తున బాణ సంచాను కాలుస్తూ స్వాగతం పలికారు. అన్నదాన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కల్గింది. అయితే ఎక్కడా జనం ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ నిర్వాహాకులు రియాజ్ అహమ్మద్ వారి సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని పేదలకు ఒక పూట భోజనం, ఐదు ఎలిమెంటరీ పాఠశాలల్లో విద్యార్థులకు పలకలు,నోటు పుస్తకాలు, పరీక్ష సామగ్రిలను అందించారు.సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోలా ఆనంద్ తమ సహచరులు,పార్టీ నాయకులు,అభిమానులకు సూచించారు. నిర్వహణను నియోజకవర్గ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు,నియోజకవర్గ నాయకులుకూనాటి నాగ రాజు, ధర్మారెడ్డి, బొబ్బిలిరెడ్డి, వేదాం కృష్ణయ్య, కొంగరమునస్వామిరెడ్డి, విజయకుమార్, కుప్పా ప్రసాద్, సొట్ట కుమార్, కిరణ్‌మణి చెందు, చొక్కాని రామమూర్తి, రవి ఆచారి, బాలాజినాయుడు, ఆర్కా టు వంశీ, అవుల రాజశేఖర్‌రెడ్డి, బిడి బాలాజి,మద్దువాసుయాదవ్,ఎల్ గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, కోనేటి అయ్యప్ప, భరత్‌కుమార్, మెందు బాలగురవయ్య, గునకల వెంకటేశ్వర్లు సుబ్బయ్య, బాలాజి,మణి, చెంచురెడ్డి, వినోద్ సి.వెంకటేశ్వర్లు, ఉమాపతి, సాయి, డిల్లిబాబు,యతీశ్, జలగం ముని, వెంకటేష్‌ఆచారి, అమర్, హరీశ్‌రెడ్డి, హరి, ధనశేఖర్, సుధాకర్,గోపి, హరి,ఆర్కాటు వంశీకోలా సారథ్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ఘనంగా నిషాన్

గూడూరు, జూన్ 20 ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో వెలసి ఉన్న హజరత్ సయ్యద్ హాషిం హుస్సేనీ బాబా నిషాన్ కార్యక్రమం సోమవారం సాయంత్రం భక్తుల సమక్షంలో మతగురువుల ప్రత్యేక ప్రార్థనలు, దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ముందుగా రియన్ షేక్ రియాజ్ అహ్మద్ ఇంటి నుంచి పకీర్ల జరబులతో ఖలీఫాల ప్రార్థనలతో నిషాన్‌ను ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రార్థనలు నిర్వహించారు. నిషాన్ ఎక్కించారు. అనంతరం దర్గా ఆవరణలో దర్గా వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు రియాజ్ అహనమద్ ఆధ్వరనయంలో అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు రియాజ్ అహ్మద్, లయన్ షేక్ రియాజ్ అహ్మద్, ముజావర్ మగ్దూమ్ అలీషా, మతగురువులు ఖమర్ ఆలీషా, మస్తాన్‌ఆలీషా, కరిముల్లా షా, దర్గా కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల నిర్మాణాలకు నిధులు

**- దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం**

పెనుమూరు, జూన్ 20 ప్రభాతవార్త: జిడినెల్లూరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు అయినట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం తెలిపారు. మంగళవారం స్థానిక పెనుమూరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల డిప్యూటీ సిఎం నారాయణస్వామి దేవాలయ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సిఎంకు వినతి చేశారని, సిఎం ఆదేశాల మేరకు టిటిడి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో దేవాలయాలు నిర్మించుకోవడానికి రూ.10 లక్షలు, ఓసీ, బీసీ కాలనీల్లో దేవాలయ నిర్మాణాలకు రూ.8 లక్షల నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందుకై 5 సెంట్ల భూమి, 5 నుండి 19 మంది సభ్యులు కమిటీగా ఏర్పడి రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రిజిస్టర్ అయిన వెంటనే నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బంతి కమలాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు యశోధారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ ఐ.మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోపై కూలిన భారీ వృక్షం.. తప్పిన ప్రమాదం

కుప్పం, జూన్ 20 ప్రభాతవార్త : స్థానిక మండల కార్యాలయం ఎదుట రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం మంగళవారం ఉదయం ఆగి ఉన్న ఆటోపై కూలింది. అయితే ఆ సమయంలో ఆటోలో ఎవరూ లేకపో వడంతో ప్రాణాపాయం తప్పింది. చెట్టుకింద నివాసం ఉంటున్న మణి ఇల్లు కూడా కొంత దెబ్బతింది. సమాచారం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్కో, ఫైర్ అధికారులతో మాట్లాడి మున్సిపల్ సిబ్బంది సహాయంతో కూలిన చెట్లును తొలగింపజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఒ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ రంగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



కుప్పం, జూన్ 20 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. నారాభువనేశ్వరి అమ్మ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో నేతలు రాజ్‌కుమార్,డా॥ వెంకటేష్, ఆర్ముగం, కన్నన్, మురుగేష్, రవినాయక్, నబీ ఉల్లా, నాగభూషణం, లక్ష్మీపతి, సుబ్బు, రాజేష్, శారదమ్మ, నాగేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు ముఖ్యమంత్రి ప్రశంసలు

**ప్రశంసలతో నగదు పురస్కారం అందుకున్న విద్యార్థిని**

చంద్రగిరి, జూన్ 20 ప్రభాతవార్త: ఇంటర్మీడి యెట్‌లో అత్యుత్తమంగా రాణించిన పి.దుర్గమ్మ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం, నగదు పురస్కారం అందుకు న్నట్లు ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఇంటర్మీడియెట్ ఎంపిసి 2022-23 ఫలితాలలో దుర్గమ్మ 985/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, మోతుమల గ్రామానికి



చెందిన ఆటో డ్రైవర్ శ్రీనివాసులు, రవణమ్మ దంపతులు కుమార్తె దుర్గమ్మ చంద్రగిరిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం (2) నుండి తమ కళాశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పథకం(స్టేట్ బ్రిలియన్స్ అవార్డ్స్)లో స్థానం దక్కించుకోవడంతో మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా కళాశాల అధ్యాపకురాలు శ్రీలతతో కలిసి ప్రశంసాపత్రం, రూ.75 వేలు నగదు పురస్కారం అందుకున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ పట్టుదలతో చదివి కళాశాలకు కీర్తి ప్రతిష్టలందించిన దుర్గమ్మకు అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరంలో చెవిరెడ్డికి రక్తపోటు పరీక్షలు

చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త: పనపాకంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో రెండవ రోజున ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రక్తపోటు పరీక్షలు చేయించుకున్నారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లి ప్రాథమిక పాఠశాల, పనపాకం హైస్కూల్, రవణప్పగారి పల్లి ప్రాథమిక పాఠశాలలలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఎంఎల్ఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యం బారినపడి ఆకస్మిక మరణాలు చోటుచేసుకోకుండా నియంత్రించడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ క్రమంలో ఉచిత వైద్య శిబిరానికి హాజరయ్యే వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డి గారి హేమేంద్రకుమార్ రెడ్డి, వైస్‌ఎంపిపి వెంకటరత్నం, ఏరియా ఆసుపత్రి కమిటీ సభ్యుడు రెడ్డెప్ప, ఈఓఆర్‌డి శశిరేఖ, సెక్రటరీ శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



తిరుపతి టౌన్, జూన్ 20 ప్రభాతవార్త : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 9వ ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మంచినీళ్ళగుంట అర్బన్ హెల్త్ సెంటర్ స్టాఫ్ నరసింహ తీర్థ వీధి నుంచి టౌన్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యులు డా. విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మన నిత్య జీవితంలో యోగాని ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అందరం ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. యోగాసనాలు, ప్రాణమామాలు ధ్యానం శారీరక మానసిక ఆరోగ్యానికి సోపానాలు అని తెలిపారు. ఈ ర్యాలీలో ఆయుష్ శాఖ వైద్యాధికారులు, స్టాఫ్ పాల్గొన్నారు. 21వ తేది పాలిటెక్నిక్ కళాశాల, కెటి రోడ్ నందు జరుగు 9వ ఇంటర్నేషనల్ యేగా డే ఉత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా గాలి భానుప్రకాష్ జన్మదిన వేడుకలు



నింద్ర,జూన్ 20 ప్రభాతవార్త : ఘనంగా నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ గాలి భానుప్రకాష్ జన్మదిన వేడుకలు మంగళవారం నగరి నియోజకవర్గ కేంద్రంలో నింద్ర మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మధ్య ఘనంగా జరిగింది.ఈసందర్భంగా మండల నాయకులు తమ అబిమాన నాయకుడి జన్మదినం పరుష్కరించుకొని టపాకాయిలు కాలుస్తు,కేక్ కట్ చేసినారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి యస్‌సి సెల్ ఉపాధ్యక్షులు ధశరథ వాసు, మండల టిడిపి అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు,నాయకులు బాబుయాదవ్, మురళీనాయుడు, తోజేష్, రవిచంద్రయాదవ్, జగన్, గాలి రమేష్‌నాయుడు,రవినాయుడు,తదితరులు పాల్గోన్నారు

## అమానుల్లా ఆకస్మిక మృతి... సంతాపం వ్యక్తం చేసి ప్రముఖులు





రేణిగుంట, జూన్ 20 ప్రభాతవార్త: వైసీపీ నేత ముస్లిం మైనారిటీ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్స్ బోర్డు మాజీ డైరెక్టర్ ఆర్.ఎం.అమానుల్లా హైదరాబాద్‌లో ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన పార్థీవదేహాన్ని మంగళవారం రేణిగుంటకు తీసుకొచ్చారు. సాయంత్రం వరకు ఆయన ఇంటి వద్ద పార్థీవ దేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. సాయంత్రం అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. పెద్ద సంఖ్యలో మైనారిటీలు, ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అధికార అనధికార ప్రతినిధులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన అకాల మృతి పట్ల ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మండల వైసీపీ ఇన్‌చార్జి పవిత్రరెడ్డి, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు రసూల్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, అడ్వకేట్ జాకీర్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ తిరుమలరెడ్డి, జాన్ పీటర్, పార్టీలకతీతంగా పలువురు పుర ప్రముఖులు, మైనారిటీ ప్రముఖులు, ఐదు మసీదుల ముత్తవల్లీలు, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సీనియర్ రాజకీయ ప్రముఖులు ఎస్.వి.నాయుడు, టీడీపీ నాయకురాలు బృందమ్మ, పలువురు టీడీపీ నేతలు, మైనారిటీ సీనియర్ నేత జి.కె.మునీర్, మాజీ సర్పంచ్ దిల్షాద్ భేగం, గౌసియా ఆశ్రమ చారిటబుల్ ట్రస్టుచైర్మన్ జుబేర్ హయాత్ ఖాదిరి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతని తెలిపారు.

## టిడిపి నేతలచే...భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు



తిరుపతి,జూన్ 20ప్రభాతవార్త: టిడిపి అధినేత ,మాజీ సిఎం చంద్రబాబునాయుడు భార్య నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సాయంత్రం టిడిపి నేతలు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు సిఎంగా పనిచేసిన సమయంలో సతీమణిగా, గృహిణిగా, వ్యాపారవేత్తగా భువనేశ్వరి రాణింపు అభినందనీయమన్నారు. ఆమె సేవలుఅందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎం.సుగుణమ్మ, సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్‌రమణ, ఆర్‌సి మునికృష్ణ, దంపూరి భాస్కర్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, వట్టికుంట చినబాబు, మహేశ్‌యాదవ్, బ్యాంకు శాంతమ్మ ,శాంబోలు హరిప్రసాద్, గంగులయ్య ,మహిళలు పాల్గొన్నారు.

## భేష్‌గా తిరుమల తపాలకార్యాలయం సేవలు

**-వినియోగదారులకు స్నేహపూర్వకంగా పథకాలు-తపాల ఎస్‌పి లక్ష్మణ్**

తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుమలలోని తపాల కార్యాలయం సేవలు అటు భక్తులకు ఇటు వినియోగదారులకు భేష్‌గా అందుతున్నాయని తపాలశాఖ సూపరింటెండెంట్ లక్ష్మణ్ తెలిపారు. తపాలశాఖ ప్రవేశపెట్టిన అనేక పథకాలతోబాటు టిటిడి సేవలను దేశవిదేశాల్లోని భక్తులకు అందించడంలో తిరుమల తపాల కార్యాలయం సిబ్బంది సేవాభావంతో పనిచేస్తున్నారన్నారు. తిరుమలలోని స్థానికులు, వ్యాపారులు తపాలశాఖ అమలుచేస్తున్న పథకాలను అందుకుని లబ్ధిపొందాలన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన స్థానిక తపాల కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బంది సేవలను గమనించారు.

## భాను జన్మదిన వేడుకలకు వెళ్లిన పుత్తూరు నాయకులు



పుత్తూరు, జూన్ 20 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ జన్మదిన వేడుకలకు పుత్తూరు మునిసిపాలిటీ, రూరల్ మండలం నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భానుప్రకాశ్ మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, వచ్చే ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా ఆయన విజయం సాధించడం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, పట్టణ, రూరల్ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, డి.రవికుమార్, నాయకులు కరుణ యాదవ్, బాలాజీ, గజపతి తదితరులు పాల్గొన్నారు.

## కింగ్ ఇంద్ర ఆధ్వర్యంలో భారీగా అన్నదానం

తిరుపతి కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త : ప్రముఖ వ్యాపారవేత్త, ప్రవాస భారతీయుడు, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవ అధ్యక్షుడు, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కింగ్ ఇంద్ర ఆధ్వర్యంలో మంగళవారం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన మాతృమూర్తి ఇంద్రాణి పేరిట పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇంద్ర అభిమానులు, స్నేహితులు, సన్నిహితులు సమిష్టిగా పాల్గొన్నారు. తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా అన్నదానం చేసారు. రాయలసీమ జిల్లాలతో పాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాలు, విదేశాల్లో సైతం కింగ్ సేవలందిస్తు న్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత, మహిళల అభ్యున్నతికి పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ గౌరవాధ్యక్షులుగా ప్రముఖ ఎన్ ఆర్ఐ చేజెర ఇంద్ర కుమార్ రాజు (కింగ్ ఇంద్ర) సేవలందిస్తున్నారు. వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ప్రత్యేకంగా ఇంద్ర సేవలను అభినందించారు. తిరుపతి నగరానికి చెందిన కింగ్ ఇంద్ర ప్రపంచ వ్యాప్తంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. తన తల్లి పేరు మీద చేజెర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారు. భారతదేశంలో పాటు కువైట్, దుబాయ్, సింగపూరు, హాంకాంగ్, మలేసియా, శ్రీలంక తదితర దేశాల్లో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన అదే సమయంలో సామాజిక సేవకులుగా, కళాపోషకులుగా తనదైన శైలిలో గుర్తింపు పొందారు. భారతీయ కళలు, సంస్కృతి, తెలుగు భాష, సాహిత్యం పట్ల ఆసక్తితో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. దశాబ్ధ కాలానికి పైగా శ్రీశ్రీ కళావేదికతో ఆత్మీయ అనుబంధం కొనసాగిస్తున్నారు.